


# నవభూమి

## పాలమూరు

అనుబంధం

26 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


పెబ్బేరు గోదామును తగలబెట్టిన

# దోషులను గుర్తించండి

- తెలంగాణ డీజీపికి రాచాల ఫిర్యాదు
- గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం డ్రామా
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**పెబ్బేరు ఫిబ్రవరి 25 (నవభూమి):** వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలని తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ కి బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 01.04.2024 వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు ధ్వంసమైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు. ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జషీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక మరియు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్ మరియు అవసరమైన చట్టపరమైన చర్యలను త్వరగా దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, రికార్డులను ధ్వంసం చేయడానికి, బీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని,ఇది ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లుగా పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు. న్యాయాన్ని నిర్ధారించడానికి సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటును తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా సరఫరా అధికారి (డిఎస్ఒ) సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారేనని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి ముందు తరువాత ఆర్థిక జరిగిన లావాదేవీలు, బీమా క్లెయిమ్‌లు స్టాక్ మూవ్‌మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్‌ల దుర్వినియోగం అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. మా ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, న్యాయపరంగా పటిష్టమైన విచారణ జరిపి జాప్యం లేకుండా చార్జిషీట్ దాఖలు చేసి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్, డాక్టర్ అశోక్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, నాయకులు దేవర శివ, చంద్రయ్య, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.






కాంగ్రెస్ సర్కార్‌పై

# ప్రజల్లో వ్యతిరేకత

- మున్ముందు మనకు మంచిరోజులు: కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం



**కొల్లాపూర్, ఫిబ్రవరి 25:** కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సాదాసీదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని చెప్పారు. రైతు రుణమాఫీ కాలేదని, రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. దీంతో ప్రజలంతా మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని బీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 'మన అందరికీ ముందు ముందు మంచి రోజులు ఉంటాయని కోరుకుందాం' అని కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ప్రజలలో చాలా వ్యతిరేకత వచ్చిందని బీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలందరూ ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. కేసీఆర్ కృషితో పెద్దకొత్తపల్లి మండలానికి ఎన్‌హెచ్ 167కే హైవే వచ్చిందని అన్నారు. దీంతో పెద్దకొత్త పల్లి మండల రూపు రేఖలు మారిపోయాయన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.



**మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10000 రూపాయల ఆర్థిక సాయం**

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10000/ రూపాయల ఆర్థిక సాయం







**కద్తాల్,ఫిబ్రవరి 25,నవభూమి:-**కద్తాల్ మండలంలో పలు మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తోపాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం అందించారు. ముందుగా కద్తాల్ మండల కేంద్రంలో మంగళవారం మరణించిన మంకీ మైసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన కిష్ణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైసమ్మ, కిష్టమ్మ కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చెరో 5000 రూపాయలు చొప్పున 10000 రూపాయల ఆర్థిక సాయం అందించగా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా రెండు కుటుంబాలకు 10,000 ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మైసమ్మ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల పలు ప్రమాదాల్లో గాయపడిన కూకుంట్ల శ్రీను, బోసు రాఘవేందర్ లను మండల బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అనంతరం వారికి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ కేశని మహేష్ చేకూరి మహేష్ క్యామ వెంకటేష్ సిద్దిగారి వెంకటేష్ అంజి శ్రీకాంత్ సురేష్ రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాల ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### విద్యార్థులే ఉపాధ్యాయులు అయినవేళ

**వనపర్తి (నవ భూమి):** పెద్ద దగడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల పెద్ద దగడ యందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. డిఈఓ గా రాజు, ఎంఈఓ గా భాను కుమార్, హెచ్ఎం గా హైమవతి, మరో 20 మంది ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. మంచిగా పాఠాలు బోధించిన విద్యార్థులకు హెచ్ఎం బహుమతులు ఇవ్వడం జరిగింది. ప్రథమ బహుమతి కె.భువనేశ్వరి, ద్వితీయ బహుమతి జె.ముఖేష్, అద్భుతంగా బోధించి బహుమతులు కైవసం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రాజమన్నారు సింగ్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు దేవమ్మ, శివ శంకర్, ఉమావతి, పార్వతి, లక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నడం జరిగింది.



# మహాశివరాత్రిని ఎందుకు జరుపుకుంటారు ప్రాముఖ్యత

"అద్భుతమైన శివుని రేయి" మహాశివరాత్రి అనేది భారతదేశ ఆధ్యాత్మికతలో ఎంతో ప్రముఖమైంది. ఈ రాత్రి ఎందుకు అంత ప్రముఖమైందో ఇంకా దానిని ఎలా ఉపయోగించుకోవాలనే విషయాన్నీ సద్గురు వివరిస్తున్నారు.ఒకప్పుడు భారత సంస్కృతిలో సంవత్సరానికి 365 పండుగలు ఉండేవి. ఒకరకంగా చెప్పాలంటే ప్రతీరోజూ వేడుక చేసుకోవటానికి వారికొక సాకు అవసరమయ్యేది. ఈ 365 పండుగలు వేర్వేరు కారణాలకి ఇంకా జీవితంలోని వేర్వేరు ప్రయోజనాల కోసం సూచించబడ్డాయి. వారు వివిధ చారిత్రక సంఘటనలు, విజయాలుకు సూచనగా లేదా విత్తనాలు నాటడం ఇంకా పంటకోత వంటి జీవితంలో కొన్ని సందర్భాలను వేడుకగా జరుపుకునేవారు. ప్రతీ సందర్భానికి ఒక పండుగ ఉండేది. కానీ మహాశివరాత్రికి మాత్రం ఒక ప్రత్యేక విశిష్టత ఉంది.ప్రతీ చాంద్రమాన మాసం లోని 14వ రోజు లేదా అమావాస్యకు ముందు రోజుని శివరాత్రి అంటారు. పంచాంగ సంవత్సరంలో వచ్చే పన్నెండు శివరాత్రులలో ఫిబ్రవరి %-% మార్చ్ లలో వచ్చేదానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ రాత్రి, భూమి ఉత్తర అర్ధగోళం ఎటువంటి స్థితిలో ఉంటుందంటే, మనిషిలోని శక్తి సహజంగానే ఉప్పొంగుతుంది. ఈ రోజున ప్రకృతి మిమల్ని ఆధ్యాత్మిక శిఖరానికి నెడుతుంది. దీనిని ఉపయోగించుకోవడానికే, ఈ సంస్కృతిలో రాత్రంతా జరిపే ఈ పండుగను నెలకొల్పారు. మనం తెల్లవార్లూ జాగారం చేసి మన వెన్నెముకను నిటారుగా ఉంచడం ద్వారా ఇలా శక్తులు సహజంగా పైకి ఎగసి పడడానికి సహకరించవచ్చు.ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంతో ప్రముఖమైనది. కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో ఆవశ్యకం. కుటుంబ పరిస్థితులలో నివసించేవారు, మహాశివరాత్రిని శివుని పెళ్లిరోజుగా చూస్తారు. ప్రాపంచిక లక్ష్యాలతో ఉన్నవారు, ఈ రోజును శివుడు తన శత్రువులందరినీ జయించిన రోజుగా చూస్తారు.కానీ సన్యాసులకు మాత్రం ఈ రోజు ఆయన కైలాష పర్వతంతో ఒకటయిన రోజు. ఆయన పరిపూర్ణ నిశ్చలత్వంతో, పర్వతంలా అయిపోయాడు. కానీ యోగ సంప్రదాయంలో శివుణ్ణి దేవుడిగా భావించరు, యోగ శాస్త్రానికి మూలకారకుడైన ఆదియోగి లేదా ఆదిగురువుగా చూస్తారు. ధ్యానంలో ఎన్నో వేల సంవత్సరాలు ఉన్న తరువాత ఒకరోజు ఆయన పూర్తిగా నిశ్చలుడయ్యాడు. ఆ రోజే మహాశివరాత్రి. ఆయనలోని అన్ని కదలికలు ఆగిపోయి సంపూర్ణంగా నిశ్చలుడయ్యాడు. అందుకనే మహాశివరాత్రిని సన్యాసులు నిశ్చలత్వానికి ప్రతీకమైన రాత్రిగా చూస్తారు.ఇతిహాసాలను పక్కన పెడితే , ఈ రోజు ఇంకా రాత్రికి యోగ సాంప్రదాయంలో ఇంత ప్రాముఖ్యత , ఆధ్యాత్మిక సాధకునికి ఇది కల్పించే అవకాశాలు వలన వచ్చిందే. ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఎన్నో దశల అధ్యయనం తరువాత ఈరోజున మీకు ఏమని నిరూపిస్తున్నారంటే %-% మీకు జీవంగా తెలిసిన ప్రతీదీ, మీకు తెలిసిన ప్రతీ పదార్థం ఇంకా ఉనికి, మీకు తెలిసిన జగత్తు ఇంకా పాలపుంతలు, ఇవన్నీ కూడా కేవలం ఒకే శక్తి వివిధ లక్షల రూపాల వ్యక్తీకరణ అన్ని ఈ శాస్త్రీయ వాస్తవం ప్రతి యోగిలో ఒక అనుభవపూర్వక వాస్తవికత. "యోగి" అనే పదానికి అర్థం ఈ ఉనికి యొక్క ఏకత్వాన్ని గ్రహించినవాడని. నేను "యోగ" అన్నప్పుడు, దానర్థం నేనేదో ఒక అభ్యాసమో లేక పద్ధతి గురించో మాట్లాడటంలేదు. అవ్యవస్థలో ఉన్న ఏకత్వం గురించి తెలుసుకోవాలనే అన్ని కోరికలు, ఈ ఉనికిలో ఉన్న ఏకత్వాన్ని గురుంచి తెలుసుకోవాలనే వాంఛలు ఉంటే %-% అదే యోగ. దీనిని అనుభవపూర్వకంగా అనుభవించడానికి మహాశివరాత్రి ఓ అవకాశాన్ని అందిస్తుంది.మహాశివరాత్రి అంటే ఏమిటి, ఎందుకు జరుపుకుంటారు? భారతదేశ ఆధ్యాత్మికతపు "అద్భుతమైన శివుని రేయి"గా చెప్పుకొనే మహాశివరాత్రి అత్యంత ముఖ్యమైన పండుగ.ప్రతీ చాంద్రమాన మాసం లోని 14వ రోజు లేదా అమావాస్యకు ముందు రోజుని శివరాత్రి అంటారు. పంచాంగ సంవత్సరంలో వచ్చే పన్నెండు శివరాత్రులలో ఫిబ్రవరి %-% మార్చ్ లలో వచ్చేదానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. ఈ రాత్రి, భూమి ఉత్తర అర్ధగోళం ఎటువంటి స్థితిలో ఉంటుందంటే, మనిషిలోని శక్తి సహజంగానే ఉప్పొంగుతుంది. ఈ రోజున ప్రకృతి మిమల్ని ఆధ్యాత్మిక శిఖరానికి నెడుతుంది. దీనిని ఉపయోగించుకోవడానికే, ఈ సంస్కృతిలో రాత్రంతా జరిపే ఈ పండుగను నెలకొల్పారు. మనం తెల్లవార్లూ జాగారం చేసి మన వెన్నెముకను నిటారుగా ఉంచడం ద్వారా ఇలా శక్తులు సహజంగా పైకి ఎగసి పడడానికి సహకరించవచ్చు.మహాశివరాత్రి ప్రాముఖ్యత:ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంతో ప్రముఖమైనది. కుటుంబ పరిస్థితులలో ఉన్నవారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్నవారికి కూడా మహాశివరాత్రి ఎంతో ఆవశ్యకం. కుటుంబ పరిస్థితులలో నివసించేవారు, మహాశివరాత్రిని శివుని పెళ్లిరోజుగా చూస్తారు. ప్రాపంచిక లక్ష్యాలతో ఉన్నవారు, ఈ రోజును శివుడు తన శత్రువులందరినీ జయించిన రోజుగా చూస్తారు.కానీ సన్యాసులకు మాత్రం ఈ రోజు ఆయన కైలాష పర్వతంతో ఒకటయిన రోజు. ఆయన పరిపూర్ణ నిశ్చలత్వంతో, పర్వతంలా అయిపోయాడు. కానీ యోగ సంప్రదాయంలో శివుణ్ణి దేవుడిగా భావించరు, యోగ శాస్త్రానికి మూలకారకుడైన ఆదియోగి లేదా ఆదిగురువుగా చూస్తారు. ధ్యానంలో ఎన్నో వేల సంవత్సరాలు ఉన్న తరువాత ఒకరోజు ఆయన పూర్తిగా నిశ్చలుడయ్యాడు. ఆ రోజే మహాశివరాత్రి. ఆయనలోని అన్ని కదలికలు ఆగిపోయి సంపూర్ణంగా నిశ్చలుడయ్యాడు. అందుకనే మహాశివరాత్రిని సన్యాసులు నిశ్చలత్వానికి ప్రతీకమైన రాత్రిగా చూస్తారు.మహాశివరాత్రి యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యత:ఇతిహాసాలను పక్కన పెడితే, ఈ రోజు ఇంకా రాత్రికి యోగ సాంప్రదాయంలో ఇంత ప్రాముఖ్యత , ఆధ్యాత్మిక సాధకునికి ఇది కల్పించే అవకాశాలు వలన వచ్చిందే. ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఎన్నో దశల అధ్యయనం తరువాత ఈరోజున మీకు ఏమని నిరూపిస్తున్నారంటే %-% మీకు జీవంగా తెలిసిన ప్రతీదీ, మీకు తెలిసిన ప్రతీ పదార్థం ఇంకా ఉనికి, మీకు తెలిసిన జగత్తు ఇంకా పాలపుంతలు, ఇవన్నీ కూడా కేవలం ఒకే శక్తి వివిధ లక్షల రూపాల వ్యక్తీకరణ అన్ని ఈ శాస్త్రీయ వాస్తవం ప్రతి యోగిలో ఒక అనుభవపూర్వక వాస్తవికత. "యోగి" అనే పదానికి అర్థం ఈ ఉనికి యొక్క ఏకత్వాన్ని గ్రహించినవాడని. నేను "యోగ" అన్నప్పుడు, దానర్థం నేనేదో ఒక అభ్యాసమో లేక పద్ధతి గురించో మాట్లాడటంలేదు. అవ్యవస్థలో ఉన్న ఏకత్వం గురించి తెలుసుకోవాలనే అన్ని కోరికలు, ఈ ఉనికిలో ఉన్న ఏకత్వాన్ని గురుంచి తెలుసుకోవాలనే వాంఛలు ఉంటే %-% అదే యోగ. దీనిని అనుభవపూర్వకంగా అనుభవించడానికి మహాశివరాత్రి ఓ అవకాశాన్ని అందిస్తుంది.మహా శివరాత్రి విశిష్టత:మన ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి. ఆవేళ కూడా ప్రార్థనలు చేసినప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది. దీన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు.శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. ఉదయానే లేచి తలస్నానం చేసి పూలూ ఫలాలతో శివునికి పూజ చేస్తారు. ఈరోజున ప్రతి దేవాలయమూ కిక్కిరిసి ఉంటుంది. ఇక శివాలయాల సంగతి చెప్పనవసరమే లేదు. ఇసుక వేస్తే రాలనట్టు భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధిస్తారు.భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు, భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం , శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి, భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో, చింతనలో గడిపి, రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం.భక్తులు ఈరోజున పరమేశ్వరుని ఆరాధించడమే కాకుండా ఏ తప్పులూ చేయకూడదని, అబద్ధాలు చెప్పకూడదని విశ్వసిస్తారు. ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయనివారు కూడా మహా శివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాపాత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. గుణనిధి కథ ఇందుకు సాక్ష్యం. శివుని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక. అందుకే "భక్తవశంకర" అన్నారు.బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన గుణనిధికి ఏ ఆచారాలూ పట్టవు. దుర్గుణాలన్నీ అలవరచు కుంటాడు. అన్ని విధాలుగా పతనమైన అతను మహా శివరాత్రి నాడు కావాలని కాకున్నా, అన్నం దొరక్క ఉపవాసం ఉంటాడు. ప్రసాదం దొరుకుతుందనే ఆశతో దేవాలయానికి వెళ్తాడు. చీకటిలో కనిపించక అవసరం కోసం దీపం వెలిగిస్తాడు. జాగారంలో తూగుతున్న భక్తుల అలికిడికి భయపడి పారిపోబోయి అనుకోకుండా శివ సన్నిధిలో ప్రాణాలు విడుస్తాడు. ఆవిధంగా ముక్తి పొందుతాడు. అదీ సంగతి. శివరాత్రి మహత్యం అంతటిది. మీ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు. ఈ పండుగ మీకు సర్వ శుభాలూ చేకూర్చాలని ఆశిస్తాం.



# మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పాతపల్లి ప్రీమియర్ లీగ్-6ను ప్రారంభించిన

## ఎఐపీసీ నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి





**వనపర్తి మండలం ఫిబ్రవరి 25 (నవభూమి):** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాతపల్లి ప్రీమియర్ లీగ్ -6 కి క్రీడాకారుల కోరిక మేరక నాలుగు టీమ్లకు టీషర్ట్స్ ను వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఎఐపీసీ నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వితరణ చేయడం జరిగింది. ఈరోజు క్రీడాకారుల ఆహ్వానం మేరకు క్రికెట్ ప్రాంగణానికి విచ్చేసిన డాక్టర్ జల్లేరు ఆదిత్య రెడ్డికి ఘనంగా సన్మానించి క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులతో మానసిక భౌతిక నైపుణ్యం అభివృద్ధి జరుగుతుందని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావానికి తోడ్పడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమలపల్లి కృపాకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపురెడ్డి రణదీర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్, పి అనిల్, చరణ్,ఆరీఫ్, ఇమ్రాన్, ఆజన్న, ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



**శ్రీరంగాపురం-నవభూమి ఫిబ్రవరి 25** మండల కేంద్రంలో ప్రగతి విద్యాలయం లో స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో వైభవం గా నిర్వహిచారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులే, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా రిషి, ప్రిన్సిపాల్ గా నాజిమ, డి. ఇ. ఒ గా రిషిక, ఎం. ఇ. ఒ గా హర్షద్ ఆదిల్, మరియు 60మంది ఉపాధ్యాయులు గా విదులు నిర్వహించారని కరస్పాండెంట్ సత్యం, హెడమాస్టర్ నరసింహ్మ తెలిపారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

## దుర్గం అశోక్

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 25 (నవభూమి):**-భీమారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి బీజేపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూర్ అసెంబ్లీ అభ్యర్థి దుర్గం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ బీజేపీ బలపర్చిన ఎం ఎల్ సి అభ్యర్థి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ మాడెం శ్రీనివాస్, మండల కన్వీనర్ ఆవిడపు సురేష్ , ఆకుదారి శెంకర్ , గాలిపెల్లి నాగభూషణం, దుర్గం జెనార్ధన్, సెగ్గెం మల్లేష్, దుర్గం వినోద్, తగురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేత



**పరిగి,ఫిబ్రవరి 25 (నవభూమి) వికారాబాద్** :-జిల్లా పరిగి మండల పరిధిలోని రాపోలు గ్రామంలో గత 15 రోజుల క్రిదట పరిగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి అవగాహన సదస్సు కల్పించడం జరిగింది.దీనితో రాపోలు గ్రామంలో ని గ్రామస్తులంతా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఎవరికి వారిగా తమకు తోచినంత డబ్బులు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధ న్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని రాపోల్ గ్రామాన్ని ఆదర్శవంతంగా ఉంచేందుకు అడుగులు వేస్తున్నామని సిసి కెమెరాలు ఏర్పాటు వలన గ్రామాలలో దొంగ తనాలు దోపిడీలు తగ్గుతాయని సమాజంలో రోజురోజుకు దొంగతనాలు పెరుగుతూ ఎవరు లేని సమయంలో అమాయకపు ప్రజల ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీలు చేస్తున్నారు. దొంగతనాల దోపిడీల నుండి రక్షింపబడాలంటే ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాబట్టి అన్ని రకాలుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే గ్రామాన్ని రక్షించుకోవచ్చు అని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు.అనంతరం గ్రామస్తులతో కలసి పరిగి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ సంతోష్ కుమార్ కు 78000/- రూపాయలు సిసి కెమెరాల ఏర్పాటుకు ఇవ్వడం జరిగింది.

# ప్రభుత్వ భూమి కబ్జా కథనానికి స్పందించిన ఎమ్మార్వో

- జేసీబీతో ఆక్రమణ తొలగించి భూమి స్వాధీనం
- ప్రభుత్వ భూమి కబ్జాచేస్తే నిందితులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తాం
- ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తగిన తీసుకుంటాం
- చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య





**చేవెళ్ల, ఫిబ్రవరి 25 నవభూమి :**10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అనే నవభూమి కథనానికి చేవెళ్ల రెవెన్యూ అధికారులు స్పందించారు. చేవెళ్ల మండలపరిధిలోని కమ్మెట రెవెన్యూ సర్వే నెంబర్ 270 లో సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని నవభూమి పత్రికలో ఈ నెల 17 న వార్త కథనం ప్రచురించిన విషయం విధితమే. నవభూమి పత్రిక కథనానికి స్పందించిన చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య ఆదేశాలమేరకు రెవెన్యూ అధికారులు ఆర్ఐ మోహన్ సిబ్బందితో కలిసి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి చుట్టూ వేసిన సిమెంట్ పలకలను జెసీబీతో తొలగించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాదినపరుచుకున్నారు. చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య.దీనిపై తహసీల్దార్ కృష్ణయ్యను వివరణ కోరగా.. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మార్వో కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే, ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్టు తమ దృష్టికి వస్తే విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్టు తేలితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలపరిధిలో ప్రభుత్వ భూములపై నిఘాపెంచుతామని, ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ భూములను కబ్జా చేసిన్నట్లు తేలిస్తే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎవరైన పదేపదే భూములను కబ్జాచేసినట్లు తేలిస్తే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు


రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

# నర్సిరెడ్డితోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు



**ఏన్కూరు ఫిబ్రవరి 25 ప్రతినిధి-నవభూమి:-** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డి గెలిస్తేనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి ఎస్ నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు.నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్లు గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీ చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహారిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారా ని,నర్సిరెడ్డి చొరవతోనే టెట్ నివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతలు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు,కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరీ చేయించారని తెలిపారు.మంగళవారం ఏన్కూర్ మండలంలో పలు పాఠశాలలను డియస్.నాగేశ్వర రావు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మరావుపేట పాఠశాలలో బి.రాంచంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాడ్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురకులాలు,కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు.రెండేళ్లుగా ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్మెంట్,జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇ-కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదితర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాకపోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.